**అడల్ట్స్ ఓన్లీ కథ**

ఎం. మాధవీకృష్ణ

# ప్రేమజిగినే

బెంగుళూరు నుంచి ఐదు గంటల దూరంలో వున్న మడికేరి జిల్లా కూర్గ్‌లోకి ప్రవేశించింది బస్సు. చుట్టూ పచ్చదనం, ఆకాశానికి నిలువెత్తు నిచ్చెన వేసినట్లుగా పెరిగిన సిల్వర్ ఓక్ చెట్లు, వాటికి అంతే నిలువుగా అల్లుకుపోయిన మిరియాల చెట్ల తీగలు. మల్లెపూల లాగా మొగ్గలు తొడిగి కాఫీ తోటల అందాలను మరింత పెంచిన బ్లాసమ్. ఎటుపక్క చూసినా ఎత్తైన పచ్చని కొండలు. చల్లనిగాలి మొహాలను తాకుతూ వుంటే ఎ.సి. లోకి అడుగుపెట్టినట్లుగా వుంది అందరికీ.

ఓ పక్క ఎంతో ఎత్తునుంచి ధడధడమని జారుతోన్న జలపాతం అంతలోనే చెవులను దిమ్మెక్కిస్తూ నిశ్శబ్దాన్ని కలిగిస్తోంది ఆ ప్రాంతమంతా.

''ఆగయా..'' కండక్టర్ చెబుతూ వుంటే డ్రైవర్ బస్సును ఆ కొండల మధ్య ఓ పక్కగా ఆపేశాడు.



''వావ్.. ఇట్స్ బ్యూటిఫుల్'' బస్సులో వున్న స్టూడెంట్స్ అంతా విండోస్‌లోంచి చుట్టూ చూస్తూ, దిగకముందే ఆ ప్రదేశానికి కాంప్లిమెంట్స్ ఇచ్చేశారు.

ఖరగ్‌పూర్‌లో వున్న ఐ.ఐ.టి.లో ఫైనల్ ఎం.బి.ఎ. చదువుతున్న స్టూడెంట్స్ వాళ్లందరూ. ఇండియాలోని అన్ని ప్రాంతాల నుంచి వచ్చినవాళ్లు అందులో వున్నారు.

''రియల్లీ ఫెంటాస్టిక్ యార్..'' బస్సులోంచి ఒకేసారి స్టెప్పన్నీ కలిపి దూకేస్తూ ఫ్రెండ్స్‌తో అన్నాడు ఉజ్వల్.

''యా..!'' తల వూపారు వాళ్లు ఎంతో ఎత్తు నుంచి కురుస్తున్న ఆ హెచ్చే జలపాతపు అందాల్ని చూసి మైమరిచిపోతూ.

''స్టూడెంట్స్.. స్టే హియర్'' చెబుతూ ఆ టూర్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న లెక్చరర్, బస్సు డ్రైవర్, కండక్టర్‌లతో కలిసి ఓ పక్కగా వెళ్ళిపోయాడు.

అందరికీ అక్కడి ప్రకృతి వీక్షణ అద్భుతంగా వుండటంతో ఎవరికీ రెస్ట్ కావాలనిపించలేదు. అక్కడే అటూ... ఇటూ తిరుగుతూ ఆ లోయలు, కొండలు... జలపాతపు నయగారాలు చూడసాగారు.

ఐదుగురు లెక్చరర్స్, నలభైమంది స్టూడెంట్స్ వచ్చారు టూర్‌కి. మైసూరు, ఊటీ, కొడైకెనాల్ అన్నీ చూసి, చివరికి బెంగుళూరు కూడా ముగించుకుని వెళ్ళిపోతుంటే ఎవరో చెప్పారు, మడికేరి జిల్లాలోని కూర్గ్ అందాలను చూడ

కుండా ఎలా వెళతారూ అని. దాంతో స్టూడెంట్స్ రిక్వెస్టు మీద మరి రెండ్రోజులు టూర్ ఎక్స్‌టెండ్ చేయబడింది.

కూర్గ్ ప్రాంతమని, కొడవ ప్రాంతం అనీ రెండు పేర్లున్నాయి ఆ ప్రదేశానికి. అక్కడ పుట్టినవాళ్లు కాబట్టే ఆ ప్రాంత ప్రజలని కూర్గ్‌లని, కొడవాడ్ అని పిలుస్తారు. ప్రకృతిమాత ముద్దుబిడ్డలు వాళ్లు. ధైర్యసాహసాలకు, త్యాగనిరతికి పెట్టిన పేరు వాళ్లు. అమాయకత్వం, స్వచ్ఛత అదే స్థానంలో తెగువ, దేశభక్తి ఆ ప్రాంత ప్రజల లక్షణాలు.

''స్టూడెంట్స్...కమాన్'' తిరిగివచ్చిన లెక్చరర్ పిలవటంతో ఎవరికీ అక్కడ్నించి కదలాలనిపించకపోయినా లగేజి తీస్కుని బయలుదేరారు. కండక్టర్ చూపిస్తున్న కాలిబాట వెంబడి అనుసరించారు. ఓ రెండు చిన్న ఇరుకుదారుల్లో నడిచాక వచ్చింది యాభై ఎకరాల కాఫీతోట. అందరూ దాన్లోకి దారితీశారు. బాగా వర్షాలు పడే ప్రాంతం కావటంతో నేలంతా తడిసి చిత్తడి చిత్తడిగా వుంది. కొద్దిదూరం నడిచాక అంత పెద్ద కాఫీతోట మధ్యలో వుంది విశాలంగా కనిపిస్తున్న పెంకుటిల్లు.

''బన్ని..బన్ని..'' (రండి..రండి) అంటూ వాకిట్లోనే ఎదురయ్యారు ఆ హౌస్ ఓనర్ అణ్ణప్పగారు.

ప్రస్తుతం వున్న కాలేజ్ ప్రిన్సిపాల్ అణ్ణప్పగారికి సన్నిహిత మిత్రుడు కావటం, ఫోన్ చేసి తమ స్టూడెంట్స్ కోసం ఎకామిడేషన్ అరేంజ్ చేయమని కోరటం..అడపాదడపా తన ఇంట్లోనే కూర్గ్‌కి వచ్చే టూరిస్ట్‌లకు వసతి కలిపించటం అణ్ణప్పగారికి అలవాటే కాబట్టే వీళ్లకి కూడా తన ఇంట్లోనే ఆతిథ్యం కల్పించారు.

ఇంటిముందు కొంత ప్రదేశం చెట్లులేకుండా చదునుచేసి వుంది నేలంతా. ఎర్రని కాఫీ పండ్లన్నీ ఆరబోసి వున్నాయి ఆ ప్లేస్‌లో. ఓ మనిషి పొడవాటి స్టిక్ తీస్కుని వాటిని దూరంగా ఆరబెడుతూ వున్నాడు. కొంతమంది స్టూడెంట్స్ దిగిపోయి గుంపుగా చేరిపోయి కాఫీ పండ్లు చేతిలోకి తీస్కుని చూడసాగారు.

''స్టూడెంట్స్..'' లేడీ లెక్చరర్ పిలుపుతో కాళ్లు కడుక్కొని అంతా లోపలికి దారితీశారు.

లోపల బోల్డన్ని గదులు వున్నాయి. చాలా విశాలంగా, ఆ ఇంటికి తగ్గట్లుగా పెద్దగా వుంది హాలు. ఆ సెట్టింట్లో యాభైమందికి ఒకేసారి పడకలు, భోజనాలు ఏర్పాటు చేయొచ్చు.

అందరికీ ప్రత్యేకంగా గదులు చూపించారు.

''త్వరగా బయల్దేరాలి'' చెబుతూ లెక్చరర్స్ రూమ్స్‌లోకి వెళ్ళారు.

అందరికన్నా ముందు ఫ్రెషప్ అయ్యి బయటికి వచ్చాడు ఉజ్వల్. లోపలివాళ్లంతా రెడీ అయ్యేలోపు చుట్టూ ఓ విటిజ్ వేద్దాం అనుకుంటూ బయటికొచ్చాడు.

అసలే చలిగా వున్న వాతావరణం, స్నానం చేయటంతో ఒళ్ళంతా చల్లగా మారి చేతులు రెండూ రుద్దుకుంటూ నడవసాగాడు. కాలిబాట కొంచెం ఎత్తుగా, చుట్టూ కొండలు లోయలుతో నిండివుంది. ఒక్క ఫర్లాంగుదూరం కూడా నడవకముందే వినిపించాయి అతనికి ఎవరివో మాటలు. రోడ్డు కొంచెం దిగిచూస్తే కనిపించింది అతనికి మిరుమిట్లు గొలుపుతూ తళుకు లీనే తార.



ఛామనఛాయకి కొద్దిగా ఎక్కువే అనిపిస్తున్న రంగు, తీరైన కనుముక్కు, ఒత్తుగా, నల్లగా మెరుస్తున్న కురులు, సన్నగా..పొడుగ్గా, గుళ్ళల్లో గోడలమీద వుండే శిల్పం దిగివచ్చి మనిషిలా రూపాంతరం చెందిందేమో అన్నంత అద్భుతంగా వుంది ఆమె.

ఎంతో ఎత్తునుంచి దుమికిపడే హెచ్చే జలపాతాన్ని ఇందాక చూసినప్పుడు కలిగిన ఉద్విగ్నత, సంతోషం.. ఇదీ అని చెప్పలేని ఆహ్లాదం..ఆమెని చూడగానే మరోసారి అదే అనుభూతి గుండె లోపలి పొరల్లో ఎక్కడో తాకింది ఉజ్వల్‌కి.

కిందికి వంగి పనివాళ్లతో పనిచేయిస్తున్న ఆమె ఎవరో తనని పరికించి చూసినట్లు అనిపించడంతో తలెత్తి అతనివైపు చూసింది. జీవితంలో మొదటిసారి ఓ యువకుడ్ని చూసి ఒళ్ళు ఝుల్లుమనటం అంటే ఏమిటో అనుభూతికొచ్చింది ఆమెకు. కాలేజీలో 'హేండ్సమ్' అంటూ పిలిపించుకునే పేరున్న ఉజ్వల్‌ని చూడగానే సహజంగానే ఎంతోమంది అమ్మాయిలు పొందే ఫీలింగ్ ఆమె కూడా పొందింది.

అతని చూపులు చురుక్కుమంటూ తనని గుచ్చుకున్నట్లుగా అన్పించటంతో చివుక్కున మొహం

## బాలీవుడ్ త్రిష

తెలుగు తమిళ భాషల్లో టాప్ హీరోయిన్‌గా రాణిస్తున్న త్రిష అతి త్వరలోనే హిందీ రంగంలోకి కూడా అడుగుపెట్టబోతోందిట. దక్షిణాది ప్రముఖ దర్శకుడు ప్రియదర్శన్‌కి హిందీ రంగంలో కూడా ప్రత్యేక స్థానం వుంది. ప్రస్తుతం ఆయన మూడు హిందీ సినిమాలను డైరెక్ట్ చేస్తున్నాడు. ఒక సినిమాలో త్రిషకి హీరోయిన్ చాన్స్ ఇస్తున్నట్టు సమాచారం. బొద్దుగా లేకుండా, బక్కపల్చగా వున్నా కూడా సౌత్‌లో సక్సెస్ అయిన త్రిష 'స్లిమ్ స్టార్'లనే ఎక్కువగా ఇష్టపడే హిందీ ప్రేక్షకులకు నచ్చుతుందనే అనుకోవచ్చు.

తిప్పేసుకుంది. ఓ రెండునిమిషాలు పరిసరాలు గమనించిన ఉజ్వల్‌కి అర్థం అయ్యింది అక్కడివాళ్లంతా 'కాఫీ పికింగ్' పనిలో వున్నారని. ఓ పక్క బ్లాసమ్..మరో పక్క పక్వానికొచ్చిన పండ్లు..విచిత్రమైన క్లైమేట్ అన్పించింది అతనికి.

అందరికీ లీడర్‌లాగా కనిపిస్తోంది ఆ అమ్మాయి. గట్టిగా గదమాయిస్తూ దగ్గర వుండి పని బాగానే చేయిస్తుంది అనుకున్నాడు ఉజ్వల్. మరో నిమిషానికి ఆమెపేరు నాయకి అని అర్థమైంది అతనికి. నిజంగానే నాయకురాలిలా కరెక్ట్‌గా సరిపోయింది అని చిన్నగా నవ్వుకుంటూ కదిలాడు అక్కడ్నుంచి.

ఈలోపు ''ఉజ్వల్..నువ్విక్కడున్నావా..అక్కడ బ్రేక్‌ఫాస్ట్‌రెడీ..అందరూ నీకోసం వెయిటింగ్'' చెప్పాడు ఫ్రెండ్ గసపెట్టుకుంటూ వచ్చి.

ఆ మాటలు అర్థం కాకపోయినా, టూరిస్ట్‌లు వచ్చారన్నమాట అని అనుకుంది నాయకి.

తట్టైఇడ్లీ, కడుబు..కొబ్బరి చెట్నీలతో ముగిసింది టిఫిన్. వాటి షేప్ చూసి ''గుండ్రంగా వున్న ప్లేట్లలో, కాఫీ కప్పుల్లో ఇడ్లీ రవ్వపోసి ఉడికించి వుంటారు'' అని నవ్వుకుంటూ తిన్నారు స్టూడెంట్స్.

ఘుమఘుమలాడుతూ, సెగలు కక్కుతున్న కాఫీ అందించారు అందరికీ. ఎటువంటి చికోరీ కలపకుండా ఇంట్లోనే తయారుచేయించిన అచ్చమైన కాఫీపొడితో చేసిన కాఫీ అది.

''ఇదీ బాగానే వుంది'' లెక్చరర్స్ మాట్లాడుకుంటూ తాగారు.

వాళ్ళంతా ఆరుబయట కూర్చుని కాఫీ సేవనం చేస్తున్నప్పుడు వచ్చింది నాయకి ట్రక్‌లో నిండా కాఫీ మూటలు పెట్టించుకుని. అక్కడే వున్న అణ్ణప్పగారితో ''దొడ్డప్పా..హత్తు మూటె ఆయితు'' (పది మూటలు అయ్యాయి) అని చెబుతూ అటుపక్కగా వున్న చదునైన ప్లేస్‌లో దింపించింది.

చిన్నతనం నుంచీ తల్లీతండ్రి లేని నాయకి పెదనాన్నగారింట్లోనే వారి బిడ్డగా పెరిగింది.

మరోసారి ఉజ్వల్ కళ్లు, ఆమె కళ్లు కలుసుకుని విడివడ్డాయి.

''షి ఈజ్ మెస్మరైజింగ్'' నాయకిని చూస్తూ బాయ్స్ గుసగుసలు పోయారు.

మర్నాడు చుట్టువున్న ప్రకృతి వీక్షణ, జలపాతాల హోరు అన్నీ తిరిగి చీకటిపడే సమయానికి అణ్ణప్పగారింటికి చేరుకున్నారు స్టూడెంట్స్ అంతా..నాయకి మళ్లీ కనిపిస్తుందేమోనని ఉజ్వల్ కళ్లు చుట్టుపక్కల పరిసరాలు గమనిస్తూనే వున్నాయి. కానీ! ఆమె దర్శనం కలగలేదు. ఆమెకు సంబంధించిన తలపులు అతని మది తలుపులు తడుతూనే వున్నాయి.

ముందురోజు నీళ్ళల్లో బాగా తడవటం వలన రెండో నాటికల్లా ఉజ్వల్‌కి దగ్గు, జలుబు పట్టుకున్నాయి. ఫీవరిష్‌గా వుండి చలి వాతావరణం కావటంతో లేవలేకపోయాడు. ఫ్రెండ్స్ తోడుగా వుంటానన్నా వద్దని, మీరు మిస్‌కాకండి అంటూ వాళ్లని బయటికి పంపించేశాడు.

అణ్ణప్పగారి భార్య మిరియాల కషాయం, శొంఠి కషాయం అంటూ అతనికి సపర్యలు చేస్తోంది. ఏ పరిచయం లేకపోయినా, తన గురించి శ్రద్ధ తీసుకుంటున్న ఆ భార్యాభర్తలను చూస్తే అతనికి అబ్బురమనిపించింది.

## నో ఐటమ్ సాంగ్స్ ప్లీజ్

**ఇటీవల సదా ఓ మలయాళ చిత్రంలో చేసిన ఐటమ్ నంబర్ హిట్ కావడంతో అక్కడ ఆమెకి అవకాశాలు వచ్చిపడుతున్నాయిట. అయితే హీరోయిన్‌గానే చేస్తానని ఆమె అనడంతో హీరోయిన్‌గా ఓ సినిమా మాత్రం ప్రస్తుతానికి ఒప్పుకుందిట. తను ఇకపై ఏ భాషలోనూ ఐటమ్ సాంగ్స్ చేయనంటోంది సదా. మంచి నటిగా తనకి గుర్తింపు తెచ్చే సినిమాల్లో హీరోయిన్‌గా నటిస్తానని, ఓ పాటకో రెండు సీన్లకో పరిమితమయ్యే వేషాలు వేయకూడదని అనుకుంటోందిట సదా!**



సాయంత్రం ఏడుగంటలు కావొస్తున్నా స్టూడెంట్స్‌తో వెళ్ళిన బస్సు ఇంకా తిరిగి రాలేదు. ఉదయం నుంచి ఒంటరిగా గదిలోనే పడుకొని వుండటం వలన ఉజ్వల్‌కి బోర్ కొట్టసాగింది. లేచి అలా తిరిగివద్దామని బయటికి బయలుదేరాడు.

''హోగ బెడ అప్పా..గాళి చెన్నాగిల్ల..జ్వర జాస్తి ఆగుత్తె'' (వెళ్ళొద్దు బాబూ..బయట గాలి బాగాలేదు..జ్వరం ఎక్కువవుతుంది) అంటూ చెప్పింది అణ్ణప్పగారి భార్య.

ఆవిడ మాటలు అర్థంకాకపోయినా, వెళ్ళద్దంటోందని అర్థమైంది అతనికి.

''ఫరవాలేదమ్మా..ఇప్పుడే వచ్చేస్తాను'' సైగలతోనే చెప్పి బయటికొచ్చాడు.

బైనాక్యులర్స్ మెళ్ళో వేస్కుని ఆ కొండల మధ్యలోంచి చుట్టూ చూస్తూ దిగసాగాడు. ఎక్కడ చూసినా కాఫీ, సిల్వర్ చెట్లతో ఆ ప్రాంతాలన్నీ నిండి వున్నాయి.

అప్పుడప్పుడే మిస్ట్ తెరలు, తెరలుగా అల్లుకుపోసాగింది. దూరాన ఏదో మెరుస్తున్నట్లు కనిపిస్తుండటంతో అదేంటో చూద్దామని కొండచరియ చివర్నవున్న సిల్వర్ చెట్టుని ఆనుకుని బైనాక్యులర్స్ లోంచి చూడసాగాడు.

''అల్లి నిల్లబేడి.. జిగిణె ఇదావె.. హుషారు..అదు జారుత్తె'' (అక్కడ నుంచో వద్దు. జలగలు వున్నాయి. జాగ్రత్త..అక్కడ జారుతుంది) అంటూ కంగారు కంగారుగా ఓ కోయిల స్వరం వినిపించింది అతనికి.

అతని కాన్సన్‌ట్రేషన్ మారి తల ఇటు తిప్పి చూశాడు. మసగ్గా కళ్ళముందు ఓ ఛాయా చిత్రం కన్పించింది. ఆమె నాయకి అని త్వరగానే గుర్తుపట్టింది అతని మనసు.

''వాట్..? కమ్ ఎగైన్..?'' మొహం చిట్లించి అడిగాడు. ఆమె చెప్పింది అర్థం కాక.

''జిగిణె...జిగిణె'' (జలగలు) గట్టిగా అరుస్తూ అతని కాళ్లవైపు చూపిస్తూ చెప్పింది.

కిందికి చూసుకున్న అతను ఒక్కసారిగా కంగారుపడ్డాడు. కాళ్ళమీద కుప్పలు తెప్పలుగా జలగలు పైకి పాకుతున్నాయి. ఒళ్ళు జలదరించింది అతనికి. తను వాటి స్థావరంలో కాలు వేశాడన్నమాట అనుకుంటూ కాళ్లు విదిల్చుకోవడానికి ప్రయత్నించాడు. అసలే అధిక వర్షాలకు పాకుడు పట్టి వున్న ప్రదేశం కావటం, కొండ అంచు మీద నిలబడి వుండటంతో పట్టుతప్పి లోయలోకి జారబోయాడు.


చెయ్యందించి సహాయం చేద్దామనుకున్న నాయకి అతని బలానికి ఆగలేక తనూ అతనితో బాటే కిందికి జారిపోయింది.

అలా..చెట్లు, పొదలూ..ముళ్ళూ..గుచ్చుకుంటూ..కొట్టుకుంటూ ఓ ఇరవై నిమిషాలకు లోయ అడుగుభాగంలోకి చేరారు ఇద్దరూ. ఇద్దరికీ అక్కడక్కడా చర్మం గీరుకుపోయి, చెట్ల మొదళ్లు కొట్టుకోవటంతో శరీరానికి గట్టిదెబ్బలు బాగానే తగిలాయి. ఒళ్ళంతా నొప్పి పుట్ట సాగింది.

ఈలోపు అతని కాళ్ల దగ్గర ప్రయాణం మొదలుపెట్టిన జలగలు పదిలంగా..అతన్ని పట్టుకొని ఒళ్ళంతా తడవసాగాయి. శరీరం మీద చురుక్కుమంటుండంతో అతను గంతులేస్తూ వాటిని దులుపుకోసాగాడు. అతని అవస్థలు చూస్తుంటే ఓ పక్క నవ్వు, మరో పక్క బాధ కలిగాయి నాయకిలో.

అతన్ని పట్టుకుని ఆపి, సరిగ్గా నిలబడమని చెప్పి తను ఒక పక్కనుంచి వాటిని ఏరి గట్టిగా లాగి తీసెయ్యసాగింది.

జలగలకున్న విశేషగుణం ఏంటంటే పట్టుబడితే ఓ పట్టాన వదలకపోవటం, వాటి పట్టులో వున్న మరో



ప్రమాదం...మామూలుగా సెంటిమీటర్ సైజులో వుండే జలగ..మనిషి శరీరం మీద దాడి మొదలుపెడితే నిశ్శబ్దంగా ఆ వ్యక్తి తాలూకు బ్లడ్ అంతా తనలోకి సక్ చేస్కుంటూ...అంగుళం సైజుకి మారిపోగలదు. ఈ లోపు ఆ శరీరం తాలూకు, మనిషి గమనించకపోతే అతను ప్రాణాపాయ స్థితిలోకి చేరే ప్రమాదముంది.

అలాంటి జలగలు ఎన్నో ఉజ్వల్ శరీరం మీద తచ్చాడుతుంటే వాటిగురించి తెలిసిన నాయకి వాటిని లాగేయాలని తాపత్రయపడుతోంది.

''బట్టె తెగియరి'' (బట్టలు తీయండి) అంటూ చెప్పింది అతనికి.

అతనికి అర్థం కాకపోవటంతో తనే అతని షర్ట్ బటన్స్ విప్పి శరీరానికి అతుక్కుపోయిన జలగల్ని లాగసాగింది. వెన్నెల వెలుగు తప్పితే..చుట్టూ మసక మసకగా వుంది వాతావరణం. దట్టంగా మంచు ఐస్‌లాగా పేరుకుపోసాగింది. ఆ సమయంలో అతనొక పురుషుడు, తనొక స్త్రీ అనే విషయం గుర్తుకు రాలేదు నాయకకి. కేవలం మానవీయత, అవతలి మనిషిని కాపాడాలన్న తాపత్రయం. ఓ అరగంట పాటు వాటిని తీసెయ్యటానికి ఆమె తిప్పలు పడింది. ఇంకా ఏమైనా మిగిలుంటే...''ఇతన్ని నువ్వే కాపాడాలి'' మనసులోనే దేవుడ్ని వేడుకొంది.

లోయలోంచి బయటపడి కొండపైకి చేరుకోవటానికి కూడా దారి కనిపించట్లేదు వాళ్లకి.

అరగంటసేపు చలికి అలాగే నిలబడి వుండటంతో లోపల దాగివున్న జ్వరం బయటికి దుమికింది. మనిషి నిలువెల్లా గజగజా వణకసాగాడు. కళ్లు, మొహం జ్వర తీవ్రతతో ఎర్రబడ్డాయి. నేలంతా చిత్తడిగా వుంది. ఆ నేలమీద దొర్లుకుంటూ రావటం వల్ల అతని బట్టలు కూడా తడిసి పోవటంతో శరీరం మరింత ఒణుకుతోంది.

''ఛ! తనవల్లే ఇదంతా..తను కంగారుగా అరవబట్టే అతనూ తొట్రుపడ్డాడు. లోయలోకి జారిపడాల్సి వచ్చింది'' అతని పరిస్థితిని చూసిన నాయకి పశ్చాత్తాపంతో బాధపడింది.

## నవనీత్ ఆశలు!

**నవనీత్ కౌర్ పంజాబీ అమ్మాయే అయినా చూడ్డానికి అచ్చతెలుగు అమ్మాయిలాగే కనిపిస్తుంది. కానీ ఇంతదాకా ఆమెకి కెరీర్ తగిన బ్రేక్ రాలేదనే చెప్పాలి. బాలకృష్ణతో 'మహారధి'లో నటించినా కూడా అంతగా మేలు జరగలేదు. అలాగే 'రూమ్మేట్స్' సినిమాలో నాయికగానూ కలిసిరాలేదు. తాజాగా రుషికి జంటగా నవనీత్ నటిస్తున్న 'బంగారుకొండ' సినిమా తన కెరీర్‌కి మంచి బూస్ట్‌నిస్తుందని భావిస్తోందిట. ఆమె ఆశలు ఎంతవరకూ నెరవేరుతాయో చూడాలి!**

అతని చెయ్యి పట్టుకొని ఓ పక్కగా నడిపించుకెళ్ళింది. పుట్టి పెరిగింది అంతా ఆ తోటల మధ్యనే కాబట్టే అతనికి కొంచెం సేఫ్టీ ప్లేస్ చూపించటం ఆమెకి పెద్దకష్టం కాలేదు.

ఎండిపోయిన చెట్లకొమ్మలు రెండింటిని విరిచి చాపలాగా పేర్చి అతన్ని పడుకోమని చెప్పింది. అవికూడా తడిపొడిగానే వున్నాయి. కానీ, అంతకుమించి మరో ఆధారం కూడా లేదు.

జ్వర వేడిమితో గజగజలాడుతున్న అతన్ని ఆ ఒణుకు నుంచి ఎలా కాపాడాలో ఆమెకి అర్థం కాలేదు. తొలిచూపులోనే తన మనసు దోచుకున్న చెలికాడు అతను. చూస్తూ, చూస్తూ అతన్ని అలాగే వదలబుద్ధి కాలేదు. ఓ నిశ్చయానికొచ్చినట్లుగా అతని పక్కనే అతన్ని హత్తుకుంటూ పడుకుండిపోయింది. వెచ్చదనాన్ని ఇస్తున్న ఆమె స్పర్శ క్రమంగా అతన్ని చలినుంచి దూరం చేసింది.

ప్రాణాపాయంలో వున్న స్నేహితుడ్ని కాపాడుతున్న ఓ స్నేహమయిలా, ప్రియునికి వెచ్చని కౌగిలినందిస్తున్న ప్రియురాలిలా తోచింది అతనికి. తనేమవుతాడని ఆమెకి...? అతని హృదయం ఆమె మీద అభిమానంతో ద్రవించిపోయింది. అలాగే ఆలోచిస్తూ నిద్రపోయాడు.

సూర్యకిరణాలు చురుక్కున గుచ్చుతూ నిద్రలేపాయి ఇద్దరినీ. జ్వరం కంట్రోల్‌కి వచ్చినట్లు అర్థమైంది ఉజ్వల్‌కి. ఒకరి మొఖం ఒకరు చూస్కోవటానికి ఇబ్బంది పడ్డారు ఇద్దరూ. మనసులో ఎన్నో మాట్లాడాలని వున్నా మౌనమే వారి భాషయ్యి, దారి వెతుక్కుంటూ చిన్నగా కొండపైకి నడిచి వచ్చారు.

అణ్ణప్పగారి ఇంటివరకు నాయకి అతనికి దారి చూపించింది.

ఆమెతో ఎన్నో చెప్పాలని, రాత్రి తనను కాపాడిన తీరు, ఆమె సాహసించిన విధానానికి కృతజ్ఞతలు చెప్పాలని వుంది అతనికి. కానీ ఆమె సమక్షంలో మాటలు రాక మూగబోయినట్లుగా వుంది అతని స్థితి.

ఉజ్వల్ అణ్ణప్పగారి ఇంటి కాంపౌండ్ చేరుతూండగానే బిలబిలమంటూ స్టూడెంట్స్ అంతా చుట్టుముట్టేశారు అతన్ని. అంతా రిటర్న్ బయలుదేరటానికి సిద్ధంగా వున్నారు.

''ఉజ్వల్..రాత్రంతా ఎక్కడికి వెళ్ళావ్..?'' అంటూ ప్రశ్నల వర్షం గుప్పించసాగారు.

వాళ్లకతను ఏదో సమాధానం చెబుతున్నా..మనసంతా నాయకి మీదే వుంది. అందర్నీ కాంపౌండ్‌లోనే చూడటంతో ముందు

గానే నాయకి పక్కకు తప్పుకుని ఇంటిలోపలికి వెళ్ళిపోయింది.

''స్టూడెంట్స్...పదండి'' లెక్చరర్స్ హడావిడి చేశారు.

బస్సు బయల్దేరిపోయింది. ''ఉజ్వల్..ఇదిగో నీ బ్యాగు'' ఎవరో అందించారు. అన్యమనస్కంగానే అందుకున్నాడు.

అణ్ణప్పగారు, ఆయన భార్య బస్సు దగ్గరికి వచ్చి చేతులూపుతున్నారు. నాయకి మాత్రం కనిపించలేదు.

'ఛ! తనకేమయింది? తన ప్రాణాలు కాపాడినందుకు కనీసం థాంక్స్ అయినా చెప్పలేదు..' ఉజ్వల్ లోలోపలే మథనపడిపోసాగాడు.

కదలుతున్నప్పుడు బస్సు కాఫీ తోటల్నీ, కొండల్నీ..లోయల్నీ దాటుకుంటూ ముందుకు సాగింది. ఖరగ్‌పూర్ చేరుకున్న ఉజ్వల్ రొటీన్‌లో పడిపోయాడు. మరో రెండేళ్లల్లో అతని ఎగ్జామ్స్ ముగిసాయి.

★ ★ ★

ఓరోజు ''బన్ని..బన్ని'' (రండి..రండి) అంటూ అణ్ణప్పగారు ఓ యువకుడికి, అతని తల్లిదండ్రులకు వాకిట్లో నిలబడి స్వాగతం చెప్పారు.

ఆ వచ్చినవాళ్ళు నాయకిని వాళ్ళ కొడుకు ఇష్టపడుతున్నట్లు పెళ్ళిమాటల కొచ్చినట్లు చెప్పారు. ఇరుపక్కలవాళ్ళు సమ్మతించాక అతనితో నాయకి పెళ్ళి వైభవంగా జరిగింది.

★ ★ ★

''ఎష్టు చిత్రమప్పా...యావాగలూ కేళిల్ల'' (ఎంత విచిత్రం...ఎప్పుడూ వినలేదు) అంటూ పెళ్ళికొచ్చిన ఆడంగులు గుసగుసలు పోతున్నారు.

దానిక్కారణం పెళ్ళికొడుకు చిత్రమైన కోరిక.

తప్పేదేముంది అన్నట్లు వధూవరులిద్దరినీ వరుడు చెప్పిన చోటుకి పంపించారు పెద్దలందరూ.

ఆ స్థలం..ఆరోజు ఉజ్వల్, నాయకి ఇద్దరూ కొండమీది నుంచి దొర్లుకుంటూ వచ్చి పడిపోయి, ఒకరికొకరు మానసికంగా దగ్గరయిన స్థలం. నేలంతా శుభ్రపరచి ఆ ప్లేస్‌లో మెత్తటి పరుపులు, దిండ్లు పరిచి వున్నాయి. వాటి చుట్టూ నందనవనమే దిగివచ్చిందా అన్నట్లు రకరకాల విరబూసిన పూలకుండీలు, పక్కనే వున్న పనస చెట్లు, కొమ్మలమీది నుంచి నేలమీద పరుపు వరకు ఆర్టిస్టిక్‌గా వేలాడదీసిన రోజా రంగు దోమతెర. అక్కడికి కొద్దిదూరంలో చీకట్లను పారదోలుతూ నేలలో గుచ్చబడి వెలుగుతున్నాయి కాగడాలు రెండు.

చుట్టూ నల్లని కాఫీ చెట్లు...వాటికి అక్కడక్కడా మెరుస్తూ ఎర్రగా కనిపిస్తున్న కాఫీ పండ్లు... పైనుంచి వెన్నెల వెలుగులు పంచుతున్న పున్నమి చంద్రుడు.

తొలిరేయికి ఒకరికొకరు ఆహ్వానం పలుకుతున్నట్లు తెల్లని బట్టల్లో మెరిసిపోతున్నారు వధూవరులిద్దరూ.

''ఏమిటిదంతా?'' సైగచేసింది నాయకి.

''ఆరోజు అనుకున్నా కానిది...ఈరోజు కావలసినది...నీ కౌగిలిలోని నులి వెచ్చని స్పర్శ...చిరకాలం గుర్తుండిపోయేలా మనల్ని దరిచేర్చిన ఈ స్థలంలోనే...ఆ అనుభూతుల మూటను మళ్ళీ ఓసారి విప్పుకుందామని...'' చెప్పాడు పెళ్ళికొడుకు ఉజ్వల్.

వింటున్న నాయకి చెంపలు ఎర్రబడ్డాయి.

''నీకు నా మాటలు అర్థం అవుతున్నాయా..?'' ఎరుపెక్కిన ఆమె మోమువంక చూస్తూ అడిగాడు.

''రెండేళ్ళుగా తెలుగు నేర్చుకోవటమే నా పని'' చిరునగవుతో చెప్పింది.

ఆమెకు తనపై గల ప్రేమకు, తను వచ్చి ఆమెను చేపడతాడనుకున్న ఆమె విశ్వాసానికి అతని హృది చిరుగాలికి ఊగే తెరచాపే అయింది.

''చేతులు చాపు'' అడుగుతూ తన చేతిలో వున్న బాటిల్ ఓపెన్ చేశాడు.

''ఏమిటిది..?'' అడుగుతుండగానే అర్థమైపోయింది నాయకికి అది వేప నూనె అని. ఆమె పాదాలకు, చేతులకు కొద్దిగా రాసి, తను కూడా రాసుకున్నాడు.

''ఎందుకు?'' అడిగింది నాయకి తెలిసి కూడా తెలీనట్లు.

''మన ఇద్దర్నీ కలిపిన మీ జిగినెలు మళ్ళీ మనల్ని డిస్టర్బ్ చేయకూడదని. వేపనూనె రాసుకుంటే అవి ఆమడదూరం పరిగెత్తుతాయంట కదా..మెడికల్ షాపతను చెప్పాడు''

వెన్నెల కురిసినట్లు నవ్వింది ఆమె. కూర్గుల సాంప్రదాయ చీరకట్టులో వున్న నాయకి అందం నవ్వుతుంటే రెండింతలయ్యింది. అపురూపంగా చూశాడామెవైపు.

అంతలోనే ''అబ్బ..కుట్టేస్తోంది'' బాధపడుతున్నట్లుగా చెప్పాడు.

''ఎక్కడ..?'' కంగారుపడుతూ అతని దగ్గరికొచ్చింది నాయకి.

''ఇక్కడ. నీ ప్రేమ అనే జిగినె లేట్ చెయ్యొద్దంటూ కుట్టేస్తుంది'' గుండె వైపు చేత్తో రుద్దుకుంటూ దగ్గరికి లాక్కున్నాడు ఆమెని.

వాళ్ల సంతోషం తనూ పొందుతున్నట్లు నలిగిపోసాగింది మెత్తని పరుపు. ఎర్రటి కాఫీ పండ్లు, ఇంతవరకూ తామూ చూడని దృశ్యాలు కళ్ళబడుతుంటే మరింత ఎర్రబడుతున్నాయి. కొద్దిదూరంలో వున్న జలపాతానికి చల్లగాలి కబురందించిందేమో...సద్దుచేయకుండా ప్రవహించసాగింది. క్రమంగా వాళ్ల శరీరాలకు రాసుకున్న వేపనూనె తియ్యగా మారసాగింది.

☆

## బొద్దుగా వుంటేనే ముద్దు!

**తెలుగులో కంటే తమిళంలో ఇప్పుడు సక్సెస్‌ఫుల్ హీరోయిన్‌గా నిలదొక్కుకుంటోంది కీర్తీ చావ్లా. తెలుగులో 'ఆది' తర్వాత ఒకటి రెండు సినిమాల్లో నటించినా అంతగా కలిసిరాకపోవడంతో తమిళంలోకి జంపయిన కీర్తికి బొద్దుగా వున్నా కూడా బోలెడు చాన్సులు వెతుక్కుంటూ వస్తున్నాయి. 'తమిళ ప్రేక్షకులు బొద్దుగా వుండే హీరోయిన్లంటే మక్కువ చూపిస్తారు అనడానికి నేనే ఎగ్జాంపుల్. ఇప్పుడు నేనిక్కడ బోల్డు బిజీగా వున్నా' అని తెగ సంబరపడుతోంది కీర్తి. ఏ ఫీల్డయితేనేం నాలుగు సినిమాల్లో నటించాలి, నాలుగు 'రాళ్లు' వెనకేసుకోవాలి. అంతే కదా!**

